సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ 8లో..

పెండింగ్‌లో ఉన్న అట్రాసిటి కేసులు పరిష్కరించాలి 8లో..

ఫలించిన కల



- 28 మినీ అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు
- వేతనం రూ. 7,500 నుంచి రూ. 13,500కు పెంపు
- శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుందని సంబరాలు
- కలెక్టర్ చేతుల మీదుగా పత్రాలు అందుకున్న అంగన్‌వాడీలు

జగిత్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మినీ అంగన్‌వాడీ టీచర్ల కల ఎట్టకేలకు ఫలించింది. కొన్నేళ్లుగా మినీ అంగన్ వాడీలను ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలుగా స్థాయి పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలను నిర్వహించడం, అధికారులను కలిసి వినతిపత్రాలను అందజేయడం వంటివి జరిపారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ సర్కారు మినీ అంగన్ వాడీలను అప్‌గ్రేడ్ చేస్తూ జీవో నం 37 ద్వారా ఉత్తర్వులు జారీ చేయడంతో సంబంధిత వర్గాలు సంబరాల్లో మునిగాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా లోని 28 మినీ అంగన్ వాడీ టీచర్లకు ఇటీవల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ ఉత్తర్వుల పత్రాలను అందించారు.

జిల్లాలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలు..

జిల్లా వ్యాప్తంగా నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జగిత్యాల, ధర్మపురి, మెట్‌పల్లి, మల్యాల లో ఐసీడీఎస్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల పరిధిలో 1,065 అంగన్ వాడీ కేంద్రాలుండగా ఇందులో 1,037 మెయిన్ కేంద్రాలు, 28 మి నీ అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో సుమారు 14,086 మంది గర్భిణులు, బాలింతలు, 34,897 మంది ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులు, 15,907 మంది మూడేళ్ల నుంచి అయిదేళ్లలోపు చిన్నారుల సంక్షేమానికి అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 28 మినీ అంగన్ వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడంతో మెయిన్ అంగన్ వాడీ కేంద్రాల సంఖ్య 1,065కి పెరిగింది.

సమకూరనున్న మరిన్ని సౌకర్యాలు...

జిల్లాలో వెయ్యి లోపు జనాబా ఉండి, ప్రధాన కేంద్రాలకు దూరంగా ఉన్న ఆవాస గ్రామాలు శివారు కాలనీ ప్రజల ఇబ్బందులు గుర్తించిన ప్ర భుత్వం ఆయా ప్రాంతాలలో 2014 సంవత్సరం వరకు అప్పటి సర్కారు మినీ అం గన్‌వాడీ కేంద్రాలను ఏర్పా టు చేసింది. అయితే ఆ కేంద్రాల్లో ఒక్క ఉపాధ్యాయిని మాత్రమే విధులు నిర్వహిం చాల్సి రావటంతో నాణ్యమైన సేవలు అందించ డం కష్టంగా మారిం ది. ఆయా కేంద్రా ల స్థాయి పెంచేం దుకు ప్రతిపాదనలు పంపించాలని గతం లోనే ఉన్నతాధికారులు కోరారు. ప్రస్తుతం అప్‌గ్రేడ్ కావడంతో చిన్నారులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నా యి. పోషకాహారం, ఆరోగ్యకర వాతావరణం అం దనుంది. కేంద్రాల్లోని పోస్టుల సంఖ్య పెరగ నుంది. పాలనాపరమైన విధి విధానాలు మరింత పటిష్టం కానున్నాయి. సిబ్బందికి పనిభారం తగ్గి ప్రయోజ నాలు కలుగునున్నాయి.

పెరగనున్న హెల్పర్ పోస్టులు...

మినీ అంగన్ వాడీ కేంద్రాల స్థాయిని పెంచి ప్రధాన అంగన్ వాడీ కేంద్రాలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో కొత్త గా ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయి. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల మాదిరిగా అప్‌గ్రేడ్ అయిన మినీ అంగన్ వాడీ కేంద్రాల్లో సైతం ఒక టీచర్, ఒక హెల్పర్ ఉండాల్సి ఉంది. దీంతో అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల్లో అదనంగా హెల్పర్ పోస్టు ఏర్పడనుంది. ప్రధాన అంగన్ వాడీ కేంద్రా లుగా మార్చడంతో వాటికి కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్ సైతం పెరు గుతుంది. ప్రభుత్వం అంగీకరిస్తే కొత్తగా హెల్పర్ల నియామకం జరిపే అవకాశాలున్నాయి.

మెరుగైన సేవలు..

జిల్లాలోని అన్ని మినీ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చడం నాణ్యమైన సేవలు అందనున్నాయి. ప్రధా న కేంద్రంలో ఒక ఉపాధ్యాయిని, ఒక సహా యకురా లు విధులు నిర్వహిస్తుండగా...మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక్క ఉపాధ్యాయిని మాత్రమే విధులు నిర్వహించే పరిస్థితి గతంలో ఉండేది. దీంతో ఇద్దరు చేయాల్సిన పని ఒకరే చేయాల్సి రావడంతో నాణ్య మైన సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదుర య్యేవి. దీన్ని దృష్టిలో ఉంచు కుని వెయ్యి మంది జనాబా ఉన్న కేంద్రాల స్థాయి పెంచేందుకు ప్రభు త్వం ముందుకు వచ్చింది. దీంతో జిల్లాలో గల 28 మినీ అంగన్ వాడీ కేంద్రాలు అప్‌గ్రేడ్ అయ్యాయి.

పెరిగిన వేతనాలు..

మినీ అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం నెలకు రూ. 7,800 అందిస్తుండగా మెయిన్ అంగన్ వాడీ టీచర్లకు రూ. 13,650 అందిస్తోంది. ప్ర స్తుతం మినీ అంగన్ వాడీలు అప్‌గ్రేడ్ కావడంతో వీరికి ఇక నుంచి పెరిగిన వేతనం అందించనున్నారు. మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంటర్ విద్యార్హత ఉన్న వారు టీచర్లుగా, లేని వారు హెల్పర్‌లుగా కొనసాగే అవకాశం ఉంది.

పదోన్నతుల ఉత్తర్వులు అందించాము

ఆడెపు భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి



జిల్లాలో పదోన్నతి పొందిన మినీ అంగన్ వాడీ లకు సంబంధిత ఉత్తర్వుల పత్రాలను కలెక్టర్ చేతు ల మీదుగా అందించాము. అప్‌గ్రేడ్‌తో సం బంధిత కేంద్రాల్లో మరిన్ని సౌకర్యాలు, నాణ్యమైన సేవలు అందనున్నాయి. అంగన్ వాడీలకు పదోన్నతి వేతనాలు అందనున్నాయి. పదోన్నతులతో పాటు అంగన్ వాడీలకు బాధ్యతలు పెరుగుతాయి.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ

వరుసగా రెండో సారి వరించిన పదవి



జగిత్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పైడిపల్లి సత్యనారాయణను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. జగిత్యాల మండలం లోని మోరపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా వరసగా రెండో సారి నియామకం అయ్యారు. విద్యార్థి దశ నుంచే సత్యనారాయణ ఏబీవీపీ కార్యకర్తగా, నాయకుడిగా పనిచేశారు. అనంతరం విశ్వ హిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్ తదితర సంస్థల్లో పలు బాధ్యతలను నిర్వర్తించారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేపీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా, సుమారు అయిదు పర్యాయాలు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ చైర్మన్‌గా సైతం వ్యవహరించారు. జిల్లా ఆవిర్భావం తదుపరి మెట్‌పల్లికి చెందిన బాజోజి భాస్కర్ అధ్యక్షుడిగా ప్రథమంగా వ్యవహరించగా, ద్వితీయ అధ్యక్షుడిగా సత్యనారాయణ బాధ్యతలు నిర్వర్తించారు. రెండో సారి సత్యనారాయణకు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తూ బీజేపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ నాయకులు జేపీ నడ్డాకు, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు సహకారాలను అందిస్తానని స్పష్టం చేశారు.

బండి సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం

- వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండా ఎగరాలి
- మాజీ ఎంపీ వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

మల్యాల, జనవరి 18: కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గడిచిన ఐదేళ్లలో లోక్‌సభ పరిధిలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత బి.వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని రాంపూర్‌లో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఎన్ని నిధులు తీసుకువచ్చాడో ప్రజలకు తెలుపాలని అన్నారు. కరీంనగర్‌లో రైల్వే ఓవర్‌బ్రిడ్జి కోసం సంజయ్ నయా పైసా తేలేదని, తెచ్చానని అనడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని ప్రజల కోసం ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. రాబోయో లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగురాలని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ముత్యంపేటకు చెందిన ఒల్లాల నవీన్ అనే యువకుడు ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబసభ్యులను వినోద్‌కుమార్ పరామర్శించారు.

కేంద్ర పథకాలను తెలిపేందుకే సంకల్పయాత్ర

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్

మెట్‌పల్లి, జనవరి, 18 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు తెలియజేడానికే వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించినట్లు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని వాసవి గార్డెన్, గోల్‌హనుమాన్ టెంపుల్ వార్డుల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని మున్సిపాల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సుఖేందర్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, పీఎం విశ్వకర్మ యోజన, ముద్రలోన్, కిసాన్ క్రెడిట్ కార్డు, ఉజ్వల గ్యాస్ సలిండర్, కిసాన్ నిధి కింద రైతులకు ప్రతి సంవత్సరానికి రూ. 6వేలు అందజేత, ఆవాస్ యోజన గృహ నిర్మాణం కోసం రూ. 5లక్షలతో పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నామని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, జుంగుల అనిల్ గౌడ్, మాదాస్తు సాయిప్రసాద్, శ్రీనాథ్, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్

జగిత్యాలరూరల్, జనవరి 18 : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని గుల్లపేట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర గ్రామ సభను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్ర భుత్వ పథకాలను గ్రామీణప్రాంత అర్హులైన ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమమే వికాసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర అన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో అందరు నమోదు చేసుకొని ఉచితంగా కార్పొరేట్ ఆస్పత్రుల్లో రూ. 10 లక్షల వరకు ఉచితవైద్యసేవలు పొందాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోని లబ్ది పొందాలన్నారు. క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు.

వ్యాధి నిరోధించడానికి పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల తిరుపతి, ఎంపీటీసీ దమ్మ సురేందర్ రెడ్డి, అధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- ఇటిక్యాలలో బాపూజీ విగ్రహావిష్కరణ

రాయికల్, జనవరి 18: ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంపై వివక్షను నిరసిస్తూ, తెలంగాణ ప్రాంత ప్రజల హక్కుల రక్షణ, సాధనే లక్ష్యంగా పదవు లను తృణప్రాయంగా త్యాగం చేసి ఉద్యమించిన తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇటిక్యాల గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని గురువారం జీవన్‌రెడ్డి పద్మశాలి సేవా సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతి గర్వపడే నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, హైదరాబాద్ రాష్ట్ర విముక్తి కోసం పోరాటం చేసిన సమరయోధుడు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత హక్కులు హరించారని, రాష్ట్రం ఏర్పడితే ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల్లో సంపూర్ణ వాటా లభిస్తుందని, తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలిపారని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చినప్పుడే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళులు అని అన్నారు. బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలని, ఆయన జీవిత చరిత్రను భావితరానికి తెలియ జేసేందుకు పాఠ్యాంశంగా చేర్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, సర్పంచ్ సామల్ల లావణ్యవేణు, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, ఎంపీటీసీ కొమ్ముల రాధఆదిరెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ మహిపతి, పద్మశాలి అధ్యక్షుడు గంగాధర్, పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి సురేష్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు అంజయ్య పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న జీవన్ రెడ్డి

● కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



సీమంతం కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, జనవరి 18 :కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డితో కలిసి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేశామన్నారు. శ్రీరాములపల్లె గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం మహిళలకు సీమంతం కార్యక్రమం నిర్వహించడంతో పాటు చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, జడ్పీ టీసీ గోస్కుల జలంధర్, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, సర్పంచులు సత్యనారాయణగౌడ్, గంగాధర్, పద్మ వెంకటేశం, రాజ్య లక్ష్మితిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

పెగడపల్లి: ప్రజల సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండలంలో గత జులైలో కురిసిన భారీ వర్షాలకు నేలకూలిన ఇండ్లకుగాను ప్రభుత్వపరంగా మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను 24 మందికి రూ. 3200 చొప్పున ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళి శోభాసురెందర్ రెడ్డి, తహసీల్దార్ ఎం. ఏ. ఫారూక్, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ధర్మపురి, జనవరి 18: ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల కళాశాలలో నూతన ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజి దాబాను ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్ మీడియంలో 2024-25 సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ, హెచ్‌ఈసీ నూతన ప్రవేశాల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇందుకు జనవరి 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు వెబ్ సైట్ ద్వారా లేదా నేరుగా విద్యా సంస్థకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. వివరాల కోసం 7207998950, 8985654814, 9440857621 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు.

నాగాలయంలో 22న వేలం పాటలు

రాయికల్, జనవరి 18: రాయికల్ మండలంలోని కొత్తపేట నాగాలయంలో పలు దుకాణాల నిర్వహణ కోసం ఈ నెల 22న వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గురువారం తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి అమ్ముకోవడానికి, లడ్డు పులిహోర ప్రసాదములు అమ్ముకొనుటకు, తలనీలాలు పోగు చేసుకోవడం, కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడం, బెల్లం అమ్ముకోవడానికిగాను ఈ వేలం పాటలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాగాలయం ఆవరణలో మామిడి చెట్ల కాయలు అమ్ముకోవడానికి కూడా వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిపాజిట్ చెల్లించి హాజరు కావాలన్నారు.

నగదు అపహరణ

కోరుట్ల, జనవరి 18 : పట్టణ శివారులోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సబ్‌స్టేషన్ వద్ద పెట్రోల్ బంకులో పని చేస్తున్న గుమాస్తాను అటకాయించి అతని వద్ద ఉన్న నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహ రించారు. కోరుట్ల-మెట్‌పల్లి వెళ్లే జాతీయ రహదారిలో ఉన్న మణి ఫిలింగ్ స్టేషన్‌లో గుమాస్తాగా పని చేస్తున్న కృష్ణ భగవాన్ రాత్రి సమయంలో బంకులో పెట్రోల్, డిజిల్ విక్రయాలతో సమకూరిన నగదును ఓ బ్యాగులో పెట్టుకుని ద్విచక్ర వాహనంపై బయలు దేరినట్లు బాధితుడు తెలిపాడు. సబ్‌స్టేషన్ వద్దకు చేరుకోగానే తనను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనపై వచ్చి అటుకాయించి తాను నడుపుతున్న ద్విచక్ర వాహనంలో ఉన్న బ్యాగును లాక్కొని తిరిగి మెట్‌పల్లి వైపు వెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. బ్యాగులో సుమారు రూ. 54,000 ఉన్నట్లు కృష్ణభగవాన్ తెలిపారు. విషయం పెట్రోల్ బంక్ యజమానికి తెలుపగా అతడు పోలీసులకు సమాచారం అందించాడు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కిరణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన జరిపారు. బంక్‌తో పాటు రోడ్డుపై బిగించి ఉన్న సీసీ పుటేజీలను పరిశీలించి నిర్వాహకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చెపట్టారు.

కలకలం రేపుతున్న చిరుత సంచారం

బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనాలు

ఇబ్రహీంపట్నం, జనవరి 18: మండలంలో చిరుత పులి సంచారం కలకలం రేపుతోంది. ఈ నెల 8వ తేదిన మెట్‌పల్లి మండలంలోని సత్యక్కపల్లె గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో పులి సంచారాన్ని రైతులు గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు పాదముద్రలను గుర్తించి నిర్ధారణ చేశారు. దీంతో అధికారులు అక్కడ ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. నాలుగు రోజులుగా అక్కడ చిరుతపులి ఆనవాళ్లు కనిపిం చక పోవడంతో గ్రామస్థులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సడెన్‌గా పక్కనే ఉన్న అమ్మక్కపేట గ్రామ శివారులోని చెరుకు తోటలో చిరుత కనిపించినట్లు గ్రామానికి చెందిన పావనక రాజు గ్రామస్థులకు సమాచారం అందించారు. నిత్యం అటవీ ప్రాంతంలో ఉండే చెగొండ పెద్ద నర్సయ్యకు చిరుత కనిపించడంతో భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచరిస్తుందన్న వార్తలతో డబ్బ, ఎర్రాపూర్ గ్రామస్థులు వ్యవసాయ పనులకు వెళ్లాలంటే జంకుతున్నారు. 10 రోజులు గా అక్కడ, ఇక్కడ రైతులకు, గొర్రెల కాపరులకు చిరుతపులి కనిపిస్తున్నా 24 గంటలు గస్తీ నిర్వహిస్తున్న అటవీ అధికారులకు మాత్రం చిరుత కనిపించడం లేదు. వాటిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలకు కూడా చిక్కకపోవడంతో అటు అధికారులు, ఇటు గ్రామస్థులు తలలు పట్టుకుంటు న్నారు.



అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న అటవీ అధికారులు

ఇంతకూ అక్కడ చిరుత ఉందా లేక మరేదైనా వేరే జంతువు ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైన ఉన్నతధికారులు దృష్టి సారించి ఇరు గ్రామాల్లో పూర్తి స్థాయిలో నిఘపెట్టి చిరుతపులిని పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మీరజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్సెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

కాలువ గండికి మరమ్మతులు చేపట్టాలి

చొప్పదండి, జనవరి 18: మండలంలోని రుక్మాపూర్ శివారులోని డి-89 కాలువకు పడ్డ గండికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన కాలువ గండిని పరిశీలించారు. అధికారులు వెంటనే గండిని పూడ్చాలని కోరారు.

ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష

తిమ్మాపూర్, జనవరి 18: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న నిర్వహించ నున్నట్లు మండలంలోని అలుగునూర్ సీఓఈ ప్రిన్సిపాల్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

టెండర్లకు ఆహ్వానం

కరీంనగర్ క్రైం, జనవరి 18 : కరీంనగర్ జిల్లా జైలులో ఆహారపదార్థాలు, వస్తువులు, వివిధ రకాల స్టీల్ ఫర్నిచర్ తయారీ ముడిసరుకు సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు జైలు సూపరింటెండెంట్ జి సమ్మయ్య గురువారం ఒక ప్రటనలో తెలిపారు. 18వ తేదీ నుంచి టెండర్ దరఖాస్తులు జైలులో అందుబాటులో ఉంటాయని, 23న టెండర్లు తెరవబడుతా యన్నారు. వివరాలకు 9494632431 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మీరజ్ సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్2 నోము - మల్లాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్సెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్

విద్యుత్ మోటార్ల దొంగల అరెస్ట్


మాట్లాడుతున్న ఎస్పీ ప్రభాకర్‌రావు

జగిత్యాలరూరల్, జనవరి 18: జిల్లాలోని జగిత్యాలరూరల్ మండలం, రాయికల్, బీర్‌పూర్, మెట్‌పల్లి మండలాల్లోని పలు చోట్ల కొన్నిరోజులుగా వ్యవసాయబావుల వద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దూర్ గ్రామానికి చెందిన చిన్నమనేని మహేష్, బసగుట్ట నవీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు తెలిపారు. గురువారం జగిత్యాల రూరల్ స్టేషన్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఛందితుల వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో తరచుగా వ్యవసాయబావుల వద్ద వ్యవసాయ విద్యుత్ మోటార్లు దొంగతనం జరుగుతుండటంతో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటస్వామి, రూరల్ సీఐ ఆరీఫ్‌అలీఖాన్, ఎస్సై సధాకర్ తో పాటు సిబ్బందితో స్పెషల్ టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేరస్థులను పట్టుకునే క్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ శివారులో ఎస్సై సధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా గురువారం ఉదయం 9.30 గంటల సమయంలో స్విఫ్ట్ డిజైర్ కారులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లు తెలిపారు. కారును తనిఖీ చేయగా అందులో నాలుగు విద్యుత్‌మోటార్లు, వాటికి సంబంధించిన పరికరాలు డిక్కీలో లభించినట్లు తెలిపారు. కారులో ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల దొంగిలించిన వ్యవసాయవిద్యుత్ మోటార్లను విక్రయించడానికి వెళ్తున్నట్లు తెలిపారు. మరింత లోతుగా నేరస్థులను విచారించగా మరో 18 వ్యవసాయ విద్యుత్ మోటార్లను జిల్లా వ్యాప్తంగా దొంగిలించినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ ఆరీఫ్‌అలీఖాన్, ఎస్సై సధాకర్‌లను అడిషనల్ ఎస్పీ అభినందించారు. కానిస్టేబుల్స్ నసీర్‌ఖాన్, శ్రీనివాస్, గంగాధర్ లకు రివార్డులను అందజేశారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు, విద్యుత్‌మోటార్లు

శ్రీరామపాదుకలకు ప్రత్యేక పూజలు


స్వామీజీకి స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు, అధికారులు

వేములవాడ, జనవరి 18: అయోధ్యలోని బాల రాముడి ఆలయంలో అభిషేకం జరిపించి తీసుకువచ్చిన శ్రీరామపాదుకలకు వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లిలోని శ్రీరామ పీఠంకు చెందిన స్వామీజీ సురేష్ ఆత్మారాం రామదాసు నేతృత్వం లోని బృందం ఈనెల ఏడో తేదీన అయోధ్యలోని బాలరాముడి ఆలయంలో పాదుకలకు అభిషేకం జరిపించిన అనంతరం సూరజ్ ఖుండ్, భరత్ ఖుండ్ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అభిషేకం జరిపించిన శ్రీరామపాదుకలను తలపై పెట్టుకుని పాదయాత్రగా బయలుదేరి 17వ తేదీన కొండగట్టు చేరుకున్నామని స్వామీజీ సురేష్ ఆత్మరామ్ రామదాసు తెలిపారు. శ్రీరామపాదుకలతో వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా సౌత్ జోన్ క్రీడలకు ఎంపిక

కోనరావుపేట, జనవరి 18: ఖేలో ఇండియా ఉమెన్స్ సౌత్ జోన్ ఉషూ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొనన్నట్లు ఉషూ ఎన్ఐఎస్ కోచ్ అక్కినపల్లి వినోద్ గురువారం ఒక ప్రటనలో తెలిపారు. ఉమెన్స్ లీగ్ పోటీలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తమిళనాడు వారి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించను న్నట్లు తెలిపారు. పసుల జెస్సిక 39 కేజీల విభాగంలో, నూకల సుదీప్తి 33 కిలోల విభాగంలో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా డీవైఎస్‌వో రాందాస్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ దేవత ప్రభాకర్, అక్కినపల్లి వినోద్, ఎమ్.ప్రియాంక, డి.రోహిత్ అభినందించారు.

ఇద్దరు అనుమానితుల పట్టివేత

సిరిసిల్ల క్రైం, జనవరి 18: సిరిసిల్ల పట్టణం చంద్రంపేటలోని లింగంపల్లి చంద్రయ్యకు చెందిన వ్యవసాయబావి వద్ద గురువారం కరెంటు మోటారును ఎత్తుకెలుతున్న ఇద్దరు అనుమానితులను గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. తమ కరెంటు మోటారు ఎత్తుకెళ్లారని చట్టుపక్కల తిరుగుతుండగా ద్విచక్రవాహనంపై పెట్టుకొని వెలుతున్న అనుమానితు లైన గంధం సతీష్, బూర తిరుపతిని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని రైతు చంద్రయ్య తెలిపారు. చంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హుజూరాబాద్‌రూరల్, జనవరి 18: ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి టీపీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉపాధ్యాయుడు ఆరె రాకేష్‌రెడ్డి ఇంట్లో ఆవరణలో నిర్వహించన సమావేశం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భూపా లపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డికి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తారని తెలిపారు. అనంతరం పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పర్వత సత్యనారాయణ, అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు మంచిరెడ్డి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి

అగ్నిగుండాల్లో నడిచిన భక్తులు


అగ్ని గుండం నుంచి నడుస్తున్న భక్తులు

భీమదేవరపల్లి, జనవరి 18: కొత్తకొండ వీరభద్రస్వామి జాతరలో ప్రధాన ఘట్టమైన అగ్ని గుండాల క్రతువు భక్తి పారవశ్యంతో సాగింది. గురువారం తెల్లవారు జామున కణకణ మండే అగ్నికణాల్లోంచి భక్తులు జై వీరభద్రా..శరభ.. శరభ.. అంటూ నడుచుకుంటు వెళ్లారు. ఈ కార్యక్రమం గంటకుపైగా కొనసాగింది. కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అగ్నిగుండాల కార్యక్రమం బంగీమఠం పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 4 గంటల ప్రాంతం నుంచి బంగీమఠం పరమేశ్వరయ్య పర్యవేక్షణలో అగ్ని గుండాల కార్యక్రమం కొనసాగింది. భద్రకాళి సమేత వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దక్ష యజ్ఞానికి ప్రతిరూపమైన అగ్నిగుండా కార్యక్రమానికి ముం దుగా అగ్నిని ప్రతిష్ఠించారు. అగ్నిని శాంతింపచేసేందుకు స్వామివారి మూల మంత్రం జపించి అష్ట దిక్పాలకులను బంధించి ఆరాధన నిర్వహిం చారు. అగ్ని గుండాల్లో నడిచిన వారికి సుఖసంతోషాలతో ఉండడంతో పాటు శరీర బాధలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఎల్కతుర్తి కాగా కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి గ్రామ పర్యటన గురువారం రాత్రి జరిగింది. దీంతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయని ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు.

ఒకే రోజు వేర్వేరు కేసుల్లో నాలుగు తీర్పులు

- దాడి కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, జనవరి 18: సిరిసిల్ల జూనియర్ సివిల్ కోర్టులో ఒకే రోజు నాలుగు తీర్పు వెలువరించారు. ఇందులో భాగంగా దాడి కేసులో నిందితుడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష , రూ. 5వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాషిక్యూషన్ వివరాల ప్రకారం... కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన రాస రాజు అదే గ్రామానికి చెందిన చల్ల రాజిరెడ్డికి రూ. 5వేల అప్పు ఇచ్చాడు. అప్పు ఇవ్వమని అడిగేందుకు ఆగస్టు 23, 2016న రాజిరెడ్డి వద్దకు వెళ్లిన బాధితుడి తండ్రి నారాయణరెడ్డిపై దాడి చేసి నెట్టివేయడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా రాజిరెడ్డిపై అప్పటి ఎస్‌ఐ రమేశ్‌నాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశాడు. ప్రాషిక్యూషన్ తరుపున పీపీ సందీప్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం నేరం రుజువుకావడంతో మెజిస్ట్రేట్ నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారని ఎస్‌ఐ అంజనేయులు తెలిపారు.

● చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు..

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు శిక్ష , రూ. 5వేల జరిమానా విధించారు. సిరిసిల్ల పట్టణంలో జనవరి 15, 2015న జరిగిన గంగమ్మ జాతరలో జాతరకు వెళ్లిన వీరవేణి లత మెడలో నుంచి నిందితుడు రెండున్నర పుస్తెలతాడు లాక్కొని పారిపోయాడు. ఈ సంఘటనపై బాధితురాలు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్‌ఐ బాలకృష్ణ కేసు నమోదుచేసి గాలింపు చేపట్టగా అనుమానితుడైన అల్లెపు కృష్ణను పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అల్లెపు కృష్ణపై నేరం రుజువుకావడంతో మెజిస్ట్రేట్ అతడికి మూడేళ్ల జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

● లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

రోడ్డు ప్రమాదం కేసులో లారీ డ్రైవర్ మడ్లోకర్ సంతోష్‌కు రెండేళ్ల జైలు శిక్ష, రూ. 14,500 జరిమానా విధించారు. జిల్లెల్లకు చెందిన ఆటో సిరిసిల్లకు ప్రయాణికులతో వెలుతుండగా తంగళ్లపల్లి వద్ద సిద్దిపేట వైపు అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరికొందరు గాయాలపాలయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ సంతోష్‌పై కేసు నమోదుచేసి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో అప్పటి సీఐ విజయ్‌కుమార్ విచారణ చేపట్టి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. మెజిస్ట్రేట్ నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. 14,500 జరిమానా విధించారు.

● చీటింగ్ కేసులో మూడేళ్ల కఠిన శిక్ష

చీటింగ్ కేసులో నిందితుడైన సిరిసిల్లకు చెందిన కొండ రంజిత్‌కు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారు. సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన రామకృష్ణ ఆర్టీసీ కొరియర్‌లో ఔట్‌సోర్సింగ్ వర్కర్‌గా పనిచేస్తుంటాడు. ఇతను విధుల్లో ఉండగా సెప్టెంబరు 5, 2023న కొరియర్‌లో లాట్ మొబైల్స్ నుంచి పార్సిల్ వచ్చిందని తప్పుడు సమాచారం ఇచ్చి నమ్మించిన రంజిత్ ఆ పార్సిల్‌ను తీసుకెళ్లాడు. కొంతసేపటికే ఆ పార్సిల్ రంజిత్‌ది కాదని ఆర్టీసీ కొరియర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి రామకృష్ణకు సమాచారం రావడంతో వెంటనే మోసపోయానని తెలుసుకొని అతనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంజిత్‌పై కేసు నమోదుచేసి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 5వేల జరిమానా విధించారని సిరిసిల్ల టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల దాడి



పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితులు

మల్లాపూర్, జనవరి, 18 : మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామ శివా రులో నిర్వహిస్తున్న కోళ్ల పందెం స్థావరంపై గురువారం పోలీసులు దాడి చేశారు. గ్రామ శివారులోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో కోళ్ల పందాలను నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారంతో సీఐ లక్ష్మినారాయణ, ఎస్సై నవీన్‌కుమార్ సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు. పందెం నిర్వహిస్తున్న ఐదుగురితో పాటు మూడు కోళ్లు, రు. 4500లు, వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పందెలాలో పాల్గొన్న మరి కొంత మంది పారిపోయి నట్లు వారు తెలిపారు. పందెం నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

- రిమాండ్‌కు తరలించిన పోలీసులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 18 : మండలంలో ఓ వ్యక్తిపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై చిరంజీవి గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కోండ్రికర్ల గ్రామానికి చెందిన మెండే రవిపై అదే గ్రామానికి చెందిన ఆకుల శ్రీనివాస్ ఈనెల 17న గ్రామంలో ఇనుప రాడుతో దాడికి పాల్పడడంతో రవి తీవ్రగాయాలపాలయ్యాడు. బాధితుడు తండ్రి మెండే చిన్నభూమయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని పెద్దాపూర్ గ్రామ ఎక్స్‌రోడ్‌లో నిందితుడు ఆకుల శ్రీనివాస్‌ను పట్టుకొని అరెస్టు చేశామని చెప్పారు. దాడికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం, ఇనుప రాడును స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

రాయికల్, జనవరి 18: మండలంలోని కట్కాపూర్ గ్రామ శివారులోని మామిడి తోటలో గురువారం పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని పట్టుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7890 జప్తు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో పేకాడుతున్నట్లు గుర్తిస్తే తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు.

డ్రంకెన్‌డ్రైవ్ కేసుల్లో ఏడుగురికి జైలు.. జరిమానా

కరీంనగర్ క్రైం, జనవరి 18: కరీంనగర్ పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన 24 మంది వాహనదారులను గురువారం కరీంనగర్ కరీంనగర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఇందులో నుంచి ఇద్దరు వ్యక్తులకు పది రోజుల జైలు శిక్ష, ఇద్దరు వ్యక్తులకు ఐదు రోజుల జైలు శిక్ష, ముగ్గురు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్షతోపాటు మొత్తం 14 వేల రూపాయలు జరిమానా విధించారని ట్రాఫిక్ ఏసీపీ ఎండీ సర్వర్ తెలిపారు. మిగతా 17 మంది వాహనదారులకు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రతిరోజు కరీంనగర్ పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ఉంటాయని ఒకవేళ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని ఈ సందర్భంగా ఏసీపీ హెచ్చరించారు. ఇప్పటి వరకు ఈ ఏడాది 30 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, అదేవిధంగా జైలు శిక్షకు గురి కావద్దని సూచిం చారు. జైలు శిక్ష పడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌లు కూడా సస్పెండ్ చేసేందుకు ఆర్టీఏ కార్యాలయానికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీ చేయాలి

- ఎంవీఐకి ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

హుజూరాబాద్, జనవరి 18: హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను తనిఖీ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఎంవీఐ ఠాకూర్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలల బస్సుల ఫిట్నెస్‌తో పాటు డ్రైవర్ల లైసెన్స్‌లను తనిఖీ చేయాలన్నారు. దాదాపుగా 30 బస్సులకు పైగా ఉన్నాయని చెప్పారు. అందులో ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి వాటిని సీజ్ చేసి ఆయా ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాము, వేణుగోపాల్, కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక ఎంపీ స్థానాలు గెలువాలి

- మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- 28న నిర్వహించే అమిత్‌షా సమ్మేళనానికి తరలిరావాలి
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



హాజరైన నాయకులు, కార్యకర్తలు



మాట్లాడుతున్న ఎంపీ బండి సంజయ్

సిరిసిల్ల రూరల్, జనవరి 18: జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే తెలంగాణకు కేంద్రం నుంచి అదనపు నిధులు తీసుకొస్తామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని ఓ పంక్షన్‌హాల్‌లో గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశానికి బండి సంజయ్ హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం చేసిన విజయాలతోపాటు అందించిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కరీంనగర్‌లో ఈనెల 28న జరిగే సమ్మేళనానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వస్తున్నారని సభను విజయవంతం చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని క్రియశీల కార్యకర్తలతో నిర్వహించే ఈ సమ్మేళనంలో ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలోని 20 మంది కార్యకర్తల చొప్పున పార్లమెంట్ పరిధిలో దాదాపు 40వేల మంది కార్యకర్తలు హాజరవుతారన్నారు. రాబోయో పార్లమెంట్ ఎన్నికలను పార్టీ నేతలకు సమాయాత్తం చేయడమే లక్ష్యంగా సమావేశాలను నిర్వహిస్తామన్నారు.న రాబోయే ఎన్నికల్లో తమకు అప్పగించిన గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలను సమన్వయం చేయడంతోపాటు అత్యధిక ఓట్లు సాధించి గెలుపే లక్ష్యంగా చేసుకోని పనిచేయాలని కోరారు. కార్యకర్తల జోష్ చుశాక ఎంపీ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోదీ సర్కార్ అనే విషయం అందరికి తెలుసన్నారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి అత్యధిక ఎంపీలు గెలిస్తే తెలంగాణకు అదనపు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ ఎంపీగా గెలుపొందిన తరువాత నియోజవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 10వేల కోట్ల నిధులను తీసుకొచ్చానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చిందనే పూర్తివివరాలను వెల్లడించడంతోపాటు అతి త్వరలో గ్రామగ్రామాన ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నోళ్లు మూయిస్తానని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బోమ్మ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీరుద్రమరెడ్డి, రాష్ట్ర నాయకులు మీసాల చంద్రయ్య, క్రిష్ణారెడ్డి, చెన్నమనేని వికాస్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బాస సత్యనారాయణ, బోయిన్‌పల్లి ప్రవీణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో వేద పారాయణం..వేద హవనం ప్రారంభం



వేద పారాయణం చేస్తున్న సిబ్బంది

ధర్మపురి, జనవరి 18: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ పారాయణం, సంపూర్ణ రుగ్వేద హవనం, సంపూర్ణ సామవేద పారాయణం కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు సుభిక్షంగా ఉండి, సుపరిపాలన అందించాలని ధర్మపురి శ్రీ మఠం పీఠాధిపతి సచ్చితానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్ శ్రీ ప్రేమిక వరద, వేదపరిపాలన సభ ఆధ్వర్యంలో ప్రముఖ ఘనాపాఠి కేదారి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు 21 మంది వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, రుత్వికరణ, దీక్షాధారణ, ప్రత్యేక పూజలు, పారాయణాలు, హోమాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచనల మేరకు ఆలయ వేదపండితులు, అర్చకులు, రినోవేషన్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాలకు సహకారం అందించారు. అలాగే స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మండపంలో కూడ వేదపండితులు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, ముత్యాలశర్మ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇందారపు రామయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎక్సైజ్‌టాస్క్‌ఫోర్స్ దాడుల్లో నాటు సారా పట్టివేత

కరీంనగర్ క్రైం/ఇల్లందకుంట, జనవరి 18: ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ శివారులో గురువారం జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా 20 లీటర్ల నాటుసారా పట్టుబడింది. సిరిసేడు గ్రామానికి చెందిన దుగ్యాల పరమేశ్ వద్ద నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. 375 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని తెలిపారు. నిందితుడు పరమేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ మోసిన్, కానిస్టేబుళ్లు కుమార్ యాదవ్, ఖాసింబి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అల్పాహార విందులో జగిత్యాల వాసి

ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి, జనవరి 18: విదేశి పర్యటనలో ముఖ్యమంత్రి అల్పాహార విందులో జగిత్యాల వాసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి తన తొలి అధికారిక విదేశీ పర్యటన కోసం దావోస్, స్విట్జర్లాండ్‌కు వెళ్లగా అక్కడ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి తెలుగు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన వారిలో జగిత్యాల పట్టణ వాసి ఒకరు ప్రముఖ పాత్ర వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్విట్జర్లాండ్ పర్యటన ముగించుకొని బయలుదేరక ముందు గురువారం ఉదయం ఎంపిక చేసిన కొందరు ప్రముఖులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అందులో మోహమ్మద్ ఇమ్రాన్ ఒకరు. ముఖ్యమంత్రి బృందం స్విస్‌కు వచ్చి తిరిగి వెళ్లే వరకు వెంటే ఉన్న స్థానిక తెలుగు వారిలో ఆయన కూడ ఉన్నారు.పట్టణంలోని ఖిలాగడ్డ ప్రాంతానికి చెందిన మోహమ్మద్ ఇమ్రాన్ కుటుంబ సమేతంగా స్విట్జర్లాండ్‌లో స్థిరపడ్డారు. ప్రపంచ ఆర్థిక రాజధానిగా భావించె జురిక్ నగరంలో నివసించె ఆయన తన మాతృభూమిను మరిచిపోలేదు. గల్ఫ్, స్వదేశం నుంచి స్విట్జర్లాండ్‌కు వచ్చే వారితో ఆత్మీయగా కలిసే ఆయన నగర భారతీయ ప్రముఖులలో ఒకరు. స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న జగిత్యాలకు చెందిన మంద భీంరెడ్డిని కూడా ఆయన సాదారంగా స్వాగతం పలికారు.

భక్తుల కోసం చలువ పందిళ్ల ఏర్పాటు



ఆలయ ఆవరణలో చలువ పందిళ్లు వేస్తున్న సిబ్బంది

వేములవాడ జనవరి 18: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటు ప్రారంభించారు. మేడారం సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడానికి ముందు ఆనవాయితీ ప్రకారం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకునే క్రమంలో వేలాదిమంది భక్తులు ప్రతినిత్యం వేములవాడకు తరలివస్తున్నారు. దీనికి తోడు మహాశివరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండడంతో ఆలయ అధికారులు చలువ పందిల్ల ఏర్పాటుపై దృష్టి సారించారు. ఆలయ ఈవో కార్యాలయం, ఆలయ పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో చలువ పందిళ్ల ఏర్పాటు చేస్తున్నారు. పగటిపూట ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చూడడానికి చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నామని ఆలయ డీఈ రఘునందన్ తెలిపారు. వచ్చే వేసవికాలం ముగిసే వరకు చలువ పందిళ్లు ఉంటాయని ఆయన వివరించారు.

● ప్రత్యేక లడ్డు కౌంటర్ల ఏర్పాటుకు..

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక లడ్డు కౌంటర్ల ఏర్పాటుపై రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. మహాశివరాత్రి జాతర జరిగే మూడు రోజుల పాటు భక్తులు ఆలయం పడమర వైపులోని మహిషాసుర మర్దిని ఆలయం ముందు నుంచి దక్షిణం వైపు ద్వారం నుంచి బయటకు వెళ్తుంటారు. దక్షిణ వైపు ద్వారం పక్కనే గతంలో ఆంధ్రా బ్యాంకు ఉన్న భవనంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేసేవారు. ఇక్కడ లడ్డు కౌంటర్లు ఏర్పాటుపై పోలీసు అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయడం, భక్తులు త్వరగా బయటకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడడంతో ఆరుబయట స్థలంలో లడ్డు కౌంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు రాజేశ్వరపురం చివరి భాగంలోని జనరేటర్ షెడ్డు సమీపంలో కొత్తగా నిర్మించిన షెడ్డులో లడ్డు కౌంటర్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. ఈ మేరకు ఆలయ డీఈ రఘునందన్, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది రామకిషన్‌రావు, నాగరాజు గురువారం ఏర్పాట్లు పరిశీలించారు.



లడ్డు కౌంటర్లు ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న అధికారులు

అనుమతులు లేకుండా ధర్నా చేసిన లారీ డ్రైవర్లపై కేసు నమోదు

హుజూరాబాద్, జనవరి 18: హుజూరాబాద్ పట్టణ శివారులో ఎలాంటి పోలీసుల అనుమతులు లేకుండా ధర్నా, రాస్తారోకో నిర్వహించినందుకు గాను పది మంది లారీ డ్రైవర్లపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఏసీపీ జీవన్‌రెడ్డి తెలిపారు. హిట్ అండ్ రన్ పేరు మీద లారీ డ్రైవర్లు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేసినందుకు వీరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. కేసు నమోదైన వారిలో ఏ రవి, వి కోటేశ్వర్‌రావు, పి రాంప్రసాద్, ఎండీ మాజీత్, జాబీద్, సాజిత్, రషీద్, మోహన్, అన్వర్, ఆహ్మద్ ఉన్నారు. ఏసీపీ వెంట సీఐ బొల్లం రమేశ్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



కొమురుమల్లు(ఫైల్)

చిగురుమామిడి, జనవరి 18: మండలంలోని ఉల్లంపల్లి-బొమ్మనపల్లి గ్రామాల సరిహద్దులో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మేడుదుల కొమురుమల్లు(52) అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై బండి రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మేడుదుల కొమురుమల్లు అనే వ్యక్తి ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. పనులు ముగించుకోని తన మోపెడ్ (టీఎస్02ఎఫ్ఎచ్4894)పై ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో హుస్నాబాద్ నుంచి బొమ్మనపల్లి వైపు వెళ్తున్న గూడ్స్ వ్యాన్(టీఎస్ 24టిఎ1674) అతి వేగంతో మోపెడ్‌ను ఢీకొట్టింది. కింద పడిన కొమురుమల్లు తీవ్ర గాయాలతో ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. వ్యాన్ డ్రైవర్ మారుపాక రాజశేఖర్ నిర్లక్ష్యం, అతివేగంతో రావడం వల్లనే ప్రమాదం జరిగిందని కొమురుమల్లు భార్య కొమురవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కేజ్‌వీల్ కింద పడి బాలుడి మృతి



జీవన్(ఫైల్)

బీర్‌పూర్, జనవరి 18: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని చిత్రవేణిగూడానికి చెందిన చిక్రం జీవన్(12)అనే బాలుడు కేజీవీల్ ట్రాక్టర్ కిందపడి గురువారం మృతి చెందాడు. ఏఎస్ఐ గజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జీవన్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. గురువారం జీవన్ సైకిల్‌పై రోడ్డువైపు వస్తున్నాడు. అదే సమయంలో గ్రామానికి చెం దిన మెస్రం సురేందర్‌కు చెందిన (టీఎస్21ఎం4249) నంబర్ గల ట్రాక్టర్‌ను డ్రైవర్ అతి వేగంగా నడుపుతూ పొలంలో పనులు ముగించుకుని వస్తున్నాడు. ఈ క్రమంలో హనుమాన్ ఆలయం వద్ద ఎదురుగా వచ్చిన జీవన్ కేజ్‌వీల్‌కు తగిలి కిందపడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. జీవన్ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.6,700 పలికిన పత్తి ధర

జమ్మికుంట, జనవరి 18: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర 6,700 రూపాయలు పలికింది. గురువారం మార్కెట్ యార్డుకు 52మంది రైతులు 534క్వింటాళ్లు విడి పత్తి, నలుగురు రైతులు ఐదు క్వింటాళ్ల గోనె సంచుల్లో విక్రయానికి తీసుకు వచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర 6,700, కనిష్ఠ ధర 5, 300 రూపాయలు చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 920క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది.

‘సమ్మక్క సారలమ్మ’ జాతరకు ఏర్పాట్లు

- ఉమ్మడి జిల్లాలో 50కిపైగా ప్రాంతాల్లో నిర్వహణ
- 32 చోట్ల దేవాదాయశాఖ పర్యవేక్షణలో పనులు
- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు



గోదావరిఖనిలో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 18: సమ్మక్క సారలమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర మేడారంతో పాటు ఆయా ప్రాంతాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. జాతరలు దేవాదాయశాఖతోపాటు ఆయా జాతర కమిటీలు, నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి 24 వరకు జాతర కొనసాగనుంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50కి పైగా ప్రదేశాల్లో, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 32 చోట్ల జాతర జరగనుంది. దేవాదాయశాఖ, జాతర కమిటీలు, ఇతర శాఖల అధికారుల సహకారంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. అధికారులు, ఉత్సవ కమిటీల బాధ్యులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్లు దేవాదాయశాఖ అధికారులతో కలసి ఈ నెల 8, 9 తేదీల్లో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఏసీ కార్యాలయంలో ఏసీ చంద్రశేఖర్ రోజువారీ సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. తాగు నీరు, వైద్యం, స్నానాలకు వాటర్ ట్యాంకులు, షవర్లు, మరుగుదొడ్లు, హెల్ప్‌డెస్క్, కంట్రోల్‌రూంలు, పార్కింగ్ స్థలాలు, పందిళ్ళు, టెంట్లు, సీసీ కెమరాలు, వీఐపీ, స్పెషల్, ధర్మదర్శనంకోసం బారికేడ్లు, క్యూలైన్‌లు, ఈతగాళ్ళు, శానిటేషన్, మాస్కులు, సానిటైజర్లు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు ఆహ్వానం, ముందస్తు బడ్జెట్, టెండర్లు, వేలములు, హుండీలు, సీళ్ళు, భద్రత, సిబ్బంది, డిప్యుటేషన్ విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు ఆదేశించారు. జాతర ప్రదేశాల సమీపంలో ఉన్న కాలువలు, జలాశయాలు కూడా స్నానాలకు ఉపయుక్తం కానున్నాయి. ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులను నడుపనుంది. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు, అగ్నిమాపక శాఖలు అప్రమత్తమౌతున్నాయి. ఇప్పటికే గత 10 రోజుల నుంచి భక్తులు మొక్కులు ప్రారంభించారు.

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా..

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జాతరకు బాధ్యలను నియమించారు. హుస్నాబాద్, జూపాక, మల్యాల, తనుగుల, వావిలాల ప్రాంతాలకు కె సుధాకర్ (9866440753), రేకుర్తిలో ఎ మారుతి (9441641455), చింతకుంట, కొండపల్కుల, కొత్తపల్లి ప్రాంతాలకు ఎన్ అనిల్‌కుమార్ (9966881034), కేశవపట్నం, సైదాపూర్ ప్రాంతాలకు డీవీ మారుతిరావు (9490444006), వీణవంక, కేశవాపూర్, చల్లూరు, కోరుకల్, దేవంపల్లి ప్రాంతాలకు ఎన్ శ్రీనివాస్ (9290614694), వి వెంకన్న (9440026387) ఉన్నారు. ఆయా ప్రాంతాలకు అదనపు ఇన్‌చార్జిగా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ పి సత్యనారాయణ (9441641967) వ్యవహరించనున్నారు. జగిత్యాల జిల్లాలో ఒకే జాతర స్థలమైన ధర్మపురిలో డి కిరణ్ ఫెస్టివల్ ఆఫీసర్‌గా వ్యవహరించనున్నారు. పెద్దపల్లి జిల్లాలో కొలనూర్, కొదురుపాక, మీర్జంపేట, హనుమంతునిపేట, పెగడపల్లి, మడక, తొగర్రాయి ప్రాంతాలకు బి సదయ్య (8523847918), నీరుకుల్ల, ఎలిగేడు, గర్రెపల్లి, తెలుకుంట ప్రాంతాలకు ఎం శంకరయ్య (9848206779), గోదావరిఖని, గుండారం, ఈసలతక్కల్లపల్లి ప్రాంతాలకు కె కాంతారెడ్డి (9963153379), గోయల్‌వాడకు కె రాజ్‌కుమార్ (9010005788) అధికారులుగా, అదనపు ఇన్‌చార్జిగా ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఆర్ సుజాత వ్యవహరించనున్నారు.

● 35 లక్షల మంది..

రెండేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరిగిన జాతరలలో సుమారు 12 లక్షల మంది అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ యేడు దాదాపు 15 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. మేడారంతో పాటు మిగతా ప్రాంతాలకు మరో 35 లక్షల మందికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే వేలకొలదిలో మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వారంతా స్థానికంగా జరిగే జాతరల వద్ద మరోమారు మొక్కులు తీర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. జాతరలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్లు, ఈవోలు, మేనేజర్లు, సిబ్బంది శాఖ తరపున సేవలందించనున్నారు.

జాతరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు..



గతంలో జరిగిన అసౌకర్యాలు పునరావృతం కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ శాఖలు, స్వచ్ఛందసంస్థల సహకారంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేసున్నాం. ఆయా ప్రాంతాల్లో ఇన్‌చార్జిలను నియమించాం. జాతర ప్రారంభానికి 48 గంటల ముందు నుంచే అధికారులు విధులు నిర్వహిస్తారు. అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి భక్తులు సహకరించి ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకోవాలి.

- చంద్రశేఖర్, దేవాదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్

అయోధ్య ఉత్సవంతో దేవాలయాల శుద్ధికి శ్రీకారం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు



ఆలయ ప్రాంగణం శుభ్రం చేస్తున్న బీజేపీ శ్రేణులు

జగిత్యాల అర్బన్, జనవరి 18: అయోధ్యలో రాములోరి ప్రాణప్రతిష్ఠ ఘట్టాన్ని పురస్కరించుకొని జనవరి 22వరకు దేశంలో అన్ని ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను శుద్ధి చేయాలనే ప్రధాని మోదీ పిలుపు మేరకు ఆలయ శుద్ధికి శ్రీకారం చుట్టామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణను బీజేపీ శ్రేణులు శుభ్రం చేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో స్వచ్ఛతా అభియాన్ పేరుతో దేశంలోని అన్ని ఆలయాల శుద్ధికి ప్రధాని మోదీ పిలుపునిచ్చారన్నారు. ఆ రోజున ఇంటిలో దీపాలు వెలిగించి, రామనామ జపం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 500ఏళ్లనాటి కళ నెరవేరబోతున్న తరుణంలో దేశ ప్రజలంతా పండగ వాతావరణంలో సంబరాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పాటు అభయాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాములోరి విజయ యాత్రను విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కోరుట్ల, జనవరి 18 : పట్టణంలో ఈ నెల 22న నిర్వహిస్తున్న రాములోరి విజయ యాత్రను విజయవంతం చేయాలని వేదపండితుడు పాలెపు రామకృష్ణ శర్మ కోరారు. గురువారం పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో సంబంధింత కరపత్రాన్ని కార్యక్రమ నిర్వహకులతో కలిసి అవిష్కరించారు. పట్టణంలోని పురవీధుల గుండా సీతారాముల ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి కళ్యాణంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రాములోరి భక్తులు పాల్గొన్ని విజయవంతం చేయాలని అన్నారు. త్రిపాఠీ, ప్రశాంత్, నవీన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణ శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది...

పట్టణంలోని శ్రీవేంకటేశ్వర దేవాలయంలో గురువారం మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది, యూత్ సభ్యులు శుభ్రం చేశారు. దేవాలయ అవరణలో స్వచ్ఛ తీర్థప్రచారంలో భాగంగా శుభ్రం చేసి ఈ నెల 22న నిర్వహించి ఉత్సవాలకు ఏర్పాట్లను చేశారు. మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌కు నమోదు చేసుకోవాలి

కొడిమ్యాల, జనవరి 18 : ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం అందరు నమోదు చేసుకోవాలని మండల వైద్యాధికారి పరమేశ్వరీ, జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సీ మదుసూధన్ కోరారు. గురువారం మండలంలోని పూడూర్, తురుక కాశీనగర్ గ్రామాల్లో గురువారం వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. వేర్వేరుగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత అర్హులైన ప్రజలకు మరింత చేరువ చేసెందుకు నిర్వహిస్తున్న కార్యక్రమమే వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం అందరు నమోదు చేసుకొని ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రులలో 10లక్షల రూపాయల వరకు వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామ సభలలో సర్పంచులు కవితరవికుమార్, హైదర్, ఉప సర్పంచు లింగారెడ్డి, ఇండియన్ బ్యాంక్ పూడూర్ శాఖ మేనెజర్ మోతీలాల్, ఎంపీవో ప్రవీణ్, సీహెచ్‌వో రాజశేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుధారాణి, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీలత, పోస్టల్ అధికారులు శారద, సరిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

మెట్‌పల్లి రూరల్, జనవరి, 18 : మండలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటుకు స్థలం గుర్తించి వివరాలను తెలపాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు పరిశీలన చేశారు. గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం సమీపంలోని 5 ఎకరాల ప్రభుత్వం భూమి, రామలచ్చక్కపేట గ్రామ శివారులోని వరుద కాలవ సమీపంలోని స్థలం పరిశీలించినట్లు వారు తెలిపారు. వెల్లుల్ల గ్రామ శివారులోని భూమికి సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఆర్డీవో మధు, తహసీల్దార్ శేఖర్, ఆర్ఐ ఉమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కలెక్టర్ అదేశాల మేరకు మండలంలోని అమ్మక్కపేట గ్రామ శివారులో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని గురువారం మెట్‌పల్లి ఆర్డీవో మధు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కోసం గ్రామ శివారులోని సర్వే నెంబర్ 40లో 10 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. అక్కడ సర్వే నిర్వహించి ఉన్నతధికారులకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, ఆర్ఐ రమేష్, సర్వేయర్ రమేష్‌లు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రొసీడింగ్స్ అందజేత



కమిటీ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందిస్తున్న ఎంపీ అర్వింద్

కోరుట్ల, జనవరి 18 : పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతి దేవాయల అభివృద్ధికి నిజామాబాదు ఎంపీ అర్వింద్ రూ. 5 లక్షల ప్రొసీడింగ్ పత్రం దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గురువారం నిజామాబాదు కేంద్రంలోని ఎంపీ కార్యాలయంలో దేవాలయ గౌరవ అధ్యక్షుడు చిద్రాల నారాయణ, సభ్యులు కనపర్తి శ్రీనివాస్, బీజేపీ నాయకులు గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణలు ఎంపీ అర్వింద్‌ను కలవగా అలయ అభివృద్ధికి తన కొటా నుండి రూ. 5 లక్షల మంజూరి ప్రోసిండ్ పత్రంను అందజేసినట్లు సభ్యులు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి నిదులు కేటాయించిన ఎంపీకి అభివృద్ధి కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

కథలాపూర్, జనవరి 18 : గ్రామాభివృద్ధి ప్రణాళికలు 2024=25 ఆర్థిక సంవత్సరానికిగాను సిద్ధం చేయాలని ఎంపీడీవో జనార్దన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన పేదరిక నిర్మూలన, హరితహారం, ఇంటింటికీ మరుగుదొడ్డి, పారిశుధ్యం నిర్వాహణ, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి 9 రకాల అంశాల్లో అభివృద్ధి చెందాలని నిర్ణయించారు. గ్రామంలో వెనకబడిన అంశాన్ని ఈ ఏడాదిలో అభివృద్ధి చేయడానికిగాను ప్రణాళికలో ప్రథమ స్థానం ఇవ్వాలని అన్నారు. ఈ నెల 27లోపు పనులు గుర్తించి నివేదికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 30 లోపు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని సూచించారు.

సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



జగిత్యాలలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న టీడీపీ శ్రేణులు



ఎన్‌టీఆర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

జగిత్యాల అర్బన్, జనవరి 18: దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని జిల్లా తెలుగుదేశం శ్రేణులు కొనియాడారు. జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతికి తరతరాలుగా సరిపడా ఖ్యాతిని వారసత్వంగా అందించిన తెలుగు వెలుగు ఎన్టీఆర్ అని, ఆయన తెలుగు జాతి ఔనత్యానికి చేసిన కృషి అభినందనీయం అన్నారు. పేదరికం లేని సమాజాన్ని, కులమతాలకు అతీతమైన సమసమాజాన్ని స్థాపించాలన్న ఎన్టీఆర్ కలను నిజం చేయడమే మన కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు లాంటి ప్రజోపకార పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చెరగని గూడు కట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాధ్యులు అక్కినపెల్లి కాశీనాథం, సోమ నారాయణరెడ్డి, ఓరుగంటి భార్గవ్‌రామ్, కొండ శ్రీధర్, బత్తుల కొండయ్య యాదవ్, మగ్గిడి గంగాధర్, కందుకూరి తిరుపతి, సూరగంటి రాజిరెడ్డి, శ్రీనివాస్, కోటేష్, వెంకట సుబ్బయ్య, రాజిరెడ్డి, సాయి, భూమరెడ్డి తదితరులున్నారు.

రాయికల్: రాయికల్ పట్టణంలో గురువారం టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మోర గణేశం, నిజామాబాద్ పార్లమెంటరీ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారంపెల్లి సాయిలు, నాయకులు నామని లక్ష్మీనర్సయ్య, కల్లెడ రాజరెడ్డి, సురకంటి చిన్న రాజరెడ్డి, మున్వర్ పాషా, ఎండీ రవూఫ్, మారంపెల్లి సాయి కుమార్, కొమ్ముల బుచ్చమ్మ పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: ఎన్టీఆర్ వర్ధంతిని గురువారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మానుక ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిచారు. శ్రీనివాస్, రాజగణేష్, కటకం మహాదేవ్, మోహన్, మారుతి, ఎండి దస్తగిరి పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి పట్టణంలో టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ సీఎం ఎన్‌టీఆర్ వర్ధంతి గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు ఉప్పుల రామకిష్టయ్య ఆధ్వర్యంలో నంది విగ్రహ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా పలువురు నేతలు, కార్యకర్తలు ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుండారపు రాజశేఖర్, నస్పూరి కిషన్, కోసన రాజు, తిరుమన్ దాసు శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు గడ్డం భాస్కర్‌రెడ్డి, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలోని అంగడి బజారులో ఎన్టీ రామారావు వర్ధంతిని మండల టీడీపీ నాయకులు నిర్వహించారు. అంతక ముందు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుర్రం నర్సాగౌడ్, సీనియర్ నాయకులు కర్నాచారి, మల్లేశంగౌడ్, పరమేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

మల్లాపూర్ : మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ వర్ధంతి టీడీపీ నియో జక సీనియర్ నాయకులు మానుక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసపత్రిలో రోగులకు, రేగుంట శివారులోని నివేదిత ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లను అందజేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ వర్ధంతి నియోజక వర్గ పార్టీ ఇన్‌చార్జి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఎన్‌టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రాజాగణేష్, మహాదేవ్, బాలే మారుతి, షేక్ నజీర్, చందు, మహేష్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి గ్రామంలో గురువారం ఎన్‌టిఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి జరిపారు. ప్రవీణ్ ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి అహర్నిషలు కృషి చేసిన గొప్ప వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు. నాయకులు గణేష్, మారుతి, చిన్నయ్య పాల్గొన్నారు.

గొల్లపల్లి: గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఓరగంటి భార్గవ్ రామ్, టీడీపీ మండల అధ్యక్షుడు సింగారపు కొమురయ్య యాదవ్, తిరుపతి, లక్ష్మీరాజం, భూపతి, రవి గౌడ్, స్వామి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న అట్రాసిటి కేసులు పరిష్కరించాలి

ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

జగిత్యాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అట్రాసిటి కేసులు త్వరితగతంగా పరిష్కరించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన డిస్ట్రిక్ లెవల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కేసులను జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయము అందించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల భూములను ఇతరులు కబ్జా చేయకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల, మెట్‌పల్లి డీఎస్‌పీలు వెంకటస్వామి, రవీందర్‌రెడ్డి, జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్‌డీవోలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం

పెగడపల్లి: రాబోవు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలె త్తకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేసి నీటికొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వివిద శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులతో మండల సమస్యలు వాటికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై లక్ష్మణ్ కుమార్ సమీక్షించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ డబ్బా నుంచి జరుగుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరాతో మండలంలోని ఏ ఒక్క గ్రామానికి సైతం సక్రమంగా తాగునీటి సరఫరా జరుగతలేనందున రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించి నీటి ఎద్దడిని నివారించేందుకు గాను రూ. 74 లక్షలతో ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యుత్ కోతలు లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీపీ గోళి శోభాసురెందర్ రెడ్డి, ఎంపీడీవో జె.పుల్లయ్య, తహసీల్దార్ ఎం.ఏ.ఫారూక్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ మురళి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ సంజయ్‌కు చిత్రపటం అందజేత

మెట్‌పల్లి, జనవరి, 18 : కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌పై ఉన్న అభిమానంతో చేతితో గీసిన ఆయన చిత్రపటాన్ని గురువారం చిరుకానుకగా అందజేశారు. సంజయ్ ఎమ్మెల్యేగా గెలిపొందిన తర్వాత ముత్యం పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు చేతితో గీసిన ఆయన చిత్రపటాన్ని చిరు కానుకగా ఎమ్మెల్యేను కలిసి అందజేసి శుభకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో ఎమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకరావలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయుని చెంతకు చేరిన శ్రీరాముని పాదుకలు

కొడిమ్యాల, జనవరి 18 : అయోధ్య రామ మందిరం నుండి పాదయాత్ర చేస్తు తీసుకవచ్చిన శ్రీరాముని పాదుకలు మండలంలోని పూడూర్ గ్రామంలోని మార్కండేయుని ఆలయానికి బుధవారం రాత్రి చేరుకున్నాయి. చిలుకూరి బాలాజీ ఆలయ ప్రదాన అర్చకుడు సురేష్ ఆత్మరాం గురువుతో పలువురు శిష్యులు మండలంలోని పూడూర్ మార్కండేయ ఆలయం నుంచి ఈ నెల 6న అయోధ్యకు బయలు దేరారు. అయోధ్య నుంచి 7న శ్రీరాముని పాదుకలను తీసుకొని పాదయాత్ర ద్వారా బయలుదేరి బుధవారం రాత్రి పూడూర్ గ్రామం చేరుకోగా గ్రామ మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుతో తీసుక పోయి మార్కండేయుని అలయానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, జనవరి 18 : వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గురువారం విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడారు. నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్చించారు. గత నాలుగు రోజుల క్రితం కోరుట్ల పట్టణంలోకి కల్లూర్ రోడ్డుల జరిగిన ప్రమాదం వివరాలను విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్‌పల్లిలతో పాటు వివిధ మండలాల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి ఆసుపత్రికి వచ్చె రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వైద్యులకు సూచించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసీస్ కేంద్రాన్ని పరిశీలించి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే వారి వివరాలను పరిశీలించి మౌళిక వసతుల కల్పనపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు



బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం

మెట్‌పల్లి రూరల్, జనవరి, 18 : అతి పురాతనమైన లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులోని గుట్టపై పెద్దరాయిని చీలుస్తూ స్వామి వారు వెలిసినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు. గుట్టపై ప్రహ్లాదునితో కలిసి స్వామి, భూదేవి, అనంత పద్మాలయ వారు వెలియండంతో త్రికూటాలయంగా ప్రసిద్ధి చెందింది. నిత్యం భక్తుల నుంచి స్వామి ప్రత్యేక పూజలు అందుకుంటున్నాడు. ఏటా పుష్యమాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తారు. లోక కల్యాణార్థం కోసం నిర్వహించే బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడంతో నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. దీంతో ఆలయంలో ఉత్సవాలను జరపడానికి నిర్వాహకులు, గ్రామస్థులు ప్రత్యేక హంగులతో తీర్చిదిద్ది భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు.

21న స్వామి కల్యాణం...

ఆలయంలో ఏటా దసరా ఉత్సవాల నిర్వహణతో పాటు యాగ కల్యాణ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. 24వ కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు. శుక్రవారం ఆలయంలో స్వామి వారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ పూజలతో ప్రారంభిస్తారు. శనివారం కర్ణహవచనం మంటప పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు, కుంకుమ పూజలు మంగళహారతి తదితర కార్యక్రమాలను చేపడుతారు. ఈనెల 21న బలిహరణం, పూర్ణాహుతి, ఎదుర్కోలు, శ్రీ ప్రహ్లాద సహిత లక్ష్మీ నృసింహ స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరుపుతారు. భక్తులకు అన్న ప్రసాదం వంటి కార్యక్రమాలను గ్రామస్థులు, నిర్వహకులు జరుపుతారు.

భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలి..

తొగిటి అంజయ్య, ఆలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు



స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలి. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ ప్రహ్లాద సహిత శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు గ్రామస్థులంతా ఎకతాటితో కృషి చేస్తున్నాము. ఆలయానికి దారిలేకపోవడంతో ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రత్యేక దారిని ఏర్పాటు చేసుకున్నాం. గ్రామస్థులంతా ఆలయం అభివృద్ధికి కృషి చేస్తూనే ఉన్నాము. బ్రహ్మోత్సవాలు జరుగనున్నందున భక్తులకు అన్ని రకాల వసతులు కల్పించాము. పురాతన ఆలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి సహాయసకారాలను అందించాలని కోరడం జరుగుతుందన్నారు.

నరసింహుడి సన్నిధిలో ప్రభుత్వ విప్ అడ్లూరి పూజలు

ధర్మపురి, జనవరి 18: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం సందర్శించారు. ఆలయం పక్షాన మంగళ వాయిద్యాలు వెంటరాగా వేదపండితులు, అర్చకులు ఆయనకు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం స్వామి సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు జరిపి దర్శనం చేసుకున్నారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, నరసింహమూర్తి, అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. అంతకు ముందు యమధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అలాగే అనుబంధ ఆలయాలను సందర్శించారు. అటు పిదప ఆయన ఆలయం ఆవరణలో గల శేషప్ప కళా వేదిక ఎదుట నిర్వహించే సంపూర్ణ కృష్ణ యజుర్వేద క్రమ, సామవేద పారాయణం, రుగ్వేద హవనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

మల్లాపూర్, జనవరి, 18 : సైబర్ మోసాలతో పాటు డ్రగ్స్, గంజాయి ఉత్పత్తుల పరిష్కారం, మానవ అక్రమ రవాణా తదితర నేరాలపై మల్లాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు గురువారం జిల్లా కేంద్రం చెందిన యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, షీ టీమ్‌లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యవసర సమయంలో సపోర్టు సిస్టమ్, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు 100, 10981930పై తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 18004198588 నంబర్ ప్రాముఖ్యత గురించి పీహెచ్‌సీ వైద్యధారి వాహినిరెడ్డి, కోఆర్డినేటర్ సుధాకర్‌లు విద్యార్థులకు వివరించారు.

మాజీ ఎంపీ పరామర్శ

కొడిమ్యాల, జనవరి 18 : మండలంలోని నాచుపల్లి బృందావనం రిసార్ట్ అధినేత మద్రిపల్లి కొండల్‌రావు సోదరుడు మద్రిపల్లి వేణుగోపాల్‌రావు ఇటీవల మృతి చెందగా గురువారం సాయంత్రం మృతుని కుటుంబ సభ్యులను కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌తో కలిసి పరామర్శించారు. మాజీ ఎంపీ వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారావు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నాగరాజు, నాచుపల్లి గ్రామ నాయకుడు తిర్మలేష్, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యాదవులు

కథలాపూర్, జనవరి 18 : వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను గురువారం మండలం లోని భూషణరావుపేటకు చెందిన యాదవకృష్ణ సంఘం సభ్యులు కలిశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి శాలు వాతో సత్కరించారు. వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి అభినందించారు.

అదనపు తరగతి గదులకు భూమిపూజ

కథలాపూర్, జనవరి 18 : మండలంలోని చింతకుంట పాఠశాలకు అదనపు గదులకు జిల్లా పరిషత్ నిధులు రు. 10 లక్షలు మంజూరు కాగా గురువారం అధికారులు, నాయకులు భూమిపూజ చేశారు. పంచాయతీరాజ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సాయి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలల్లో ప్రవేశ గడువు పొడిగింపు

జగిత్యాలరూరల్, జనవరి 18 : తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ప్రవేశాల గడువును ఈ నెల 20 వరకు పొడగించినట్లు జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్‌లో గల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. గోలి శ్రీలత తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4 వతరగతి చదువుచున్న విద్యార్థులు 5 వ తరగతి ప్రవేశానికి అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత దరఖాస్తులను రూ. 100 చెల్లించి ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. విద్యార్థులకు 2024 ఫిబ్రవరి ఉదయం 11న ప్రవేపరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవ కాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

రాయికల్, జనవరి 18: రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యులతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రజలకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారు రేకుర్తి కంటి ఆస్పత్రికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.